- సిస్టోలిక్ రీడింగ్ ఎక్కువా? గుండెపోటు రావొచ్చు!
- రైతులు, ప్రభుత్వం మధ్య విశ్వాస లోపం: సుప్రీం
- బ్యాంకుల్లో నగదు చెల్లింపు నిబంధనలు కఠినం
- త్వరలో 2,500 సాధారణ రైల్వే కోచ్‌లు
- రూ.72 వేల దిగువకు బంగారం ధర

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



గురువారం THURSDAY 25.7.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ॥ సంచిక (Issue): 30 ॥ వెల (Price) రూ.6.50


పంచమి | గురువారం, సూర్యోదయం: 5-53, సూర్యాస్తమయం: 6-52. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి రాత్రి 1-58 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర సాయంత్రం 6-16 వరకు. వర్జ్యం: రాత్రి 1-10 నుంచి రాత్రి 2-39 వరకు. రాహుకాలం: పగలు 1-59 నుంచి పగలు 3-36 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-13 నుంచి పగలు 11-04 వరకు, పగలు 3-23 నుంచి సాయంత్రం 4-15 వరకు. అమృతకాలం: ఉదయం 8-55 నుంచి ఉదయం 10-23 వరకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# గుండు సున్నాపై సమర భేరి

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయంపై దద్దరిల్లిన అసెంబ్లీ

## సభా పర్వం



### రేవంత్ మాటలు కేటీఆర్ పంచ్‌లు

హైదరాబాద్, జూలై 24 (నమస్తే తెలంగాణ): శాసనసభలో బుధవారం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ మధ్య పలుమార్లు సంవాదం జరిగింది. ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలాయి. ముఖ్యంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు మాజీ మంత్రి కేటీఆర్ ఎటాకింగ్ కౌంటర్లు ఇచ్చారు.

**సీఎం రేవంత్:** 15 ఏండ్ల ఉద్యమకారుడు, పదేండ్లపాటు సీఎం అయిన కేసీఆర్ సభకు రాకుండా వీళ్లను పంపించి మాట్లాడిస్తున్నారు.

**కేటీఆర్:** ఈ విధంగా అయినా కేసీఆర్ గురించి మాట్లాడినందుకు ధన్యవాదాలు. ఆయన (సీఎం రేవంత్) స్థాయికి మేం చాలు. కేసీఆర్ అవసరం లేదు. ఆయనకు సమాధానం చెప్పే సత్తా మాకుంది.

**సీఎం రేవంత్:** కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటానే అనుకున్నా. అంత కన్నా దారుణంగా 2వ పేజీలో

- మోదీ అంటే భయమెందుకు రేవంత్.. కేటీఆర్ సూటి ప్రశ్న
- కేసీఆర్ పేరెత్తకుంటే ముఖ్యమంత్రికి బతుకుదెరువు లేదా?
- సీఎం, మంత్రులు ఢిల్లీలో ధర్నా చేయాలి.. మేం మద్దతిస్తం
- రాజకీయాలకన్నా రాష్ట్ర ప్రయోజనాలే బీఆర్ఎస్‌కు ముఖ్యం
- లోక్‌సభలో బీఆర్ఎస్ లేకపోవడం వల్లే రాష్ట్రానికి అన్యాయం
- తెలంగాణ వ్యతిరేకుల మెడలు వంచేది బీఆర్ఎస్ మాత్రమే
- కాంగ్రెస్, బీజేపీలపై నిప్పులు చెరిగిన మాజీ మంత్రి కేటీఆర్
- బడ్జెట్‌లో అన్యాయంపై తీర్మానానికి సభ ఏకగ్రీవ ఆమోదం

రాష్ట్రానికి నిధులివ్వని కేంద్రంపై కలిసి పోరాడుదాం

కేంద్రానికి రూపాయి ఇస్తే తిరిగొచ్చేది 47 పైసలు మాత్రమే!

దక్షిణాదిపై కేంద్రం కక్ష సాధింపు

కేసీఆర్ వస్తే ఢిల్లీలో దీక్ష చేస్త

27న నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తాం: సీఎం రేవంత్

హైదరాబాద్, జూలై 24(నమస్తే తెలంగాణ): కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై అసెంబ్లీ దద్దరిల్లింది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల ప్రదర్శిస్తున్న వివక్షపై రాష్ట్ర ప్రజల ఆగ్రహం సభలో ప్రతిధ్వనించింది. బుధవారం ఉదయం ప్రశ్నోత్తరాల సమయం తర్వాత కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీర్మానం ప్రవేశపెట్టగా, సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ తీర్మానానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెట్టిన ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసిన 2వ పేజీలో

### క్యాబినెట్ దీక్ష చేయాలి

ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ఆమరణ దీక్షకు మొత్తం మంత్రివర్గం కూర్చోండి. మేము అండగ ఉంటం. మేం సుట్టు కూసుంటం. కేంద్రంతో కొట్లాడుదాం. అందరంబోయి కూర్చుందాం. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు ఈ మధ్య ఒక్కసారి కాదు.. రుణమాఫీ అంటే హరీశ్‌రావు దీక్ష చేయాలంటడు. నిరుద్యోగుల సమస్యలంటే నన్ను ఆమరణ నిరాహార దీక్ష చేయమంటడు.. అందుకే నేను అడుగుతున్న. మొత్తం క్యాబినెట్ కూర్చోండి. మేం వెయ్యిమందిమి వస్తం.

### రేవంత్‌లా పరాన్నజీవులం కాదు

మాకు చీకటి స్నేహాలు అలవాటు లేదు. రేవంత్‌రెడ్డికి ఉన్నాయ్.. ఢిల్లీలో బీజేపోళ్లతోని స్నేహం చేయడం. ఇప్పటికీ ఆయన పనులన్నీ బీజేపీ ఎంపీలే చేస్తరు. ఆయన ఎటంటే అటు మాట్లాడవచ్చా? కేసీఆర్‌గారి మీద ఇష్టం వచ్చినట్టు మాట్లాడినారు. విలీనం చేయడానికి మేమేమీ రేవంత్‌రెడ్డిలాగా పరాన్నజీవులం కాదు. వారు పదవుల కోసం పార్టీలు మారిండ్రు. మేమట్లగాదు. పదవులు వదులుకున్నం తెలంగాణ కోసం. ఒక్కసారికాదు వందసార్లు రాజీనామా చేసినం.

- కేటీఆర్




పుట్టిన రోజును పురస్కరించుకుని కేటీఆర్ బుధవారం తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు, కుమార్తె అలేఖ్యతో కలిసి నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన కేటీఆర్ తల్లిదండ్రులు కేసీఆర్, శోభమ్మను కలిసి ఆశీర్వాదం అందుకున్నారు.


### 25 వేలతో మెగా డీఎస్సీ ప్రకటించాలి

- లేదంటే నిరుద్యోగులకు రేవంత్ క్షమాపణ చెప్పాలి
- ఎనిమిది నెలలు గడిచాయి.. నాలుగు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తరు? 3
- మందబలంతో మా గొంతు నొక్కుతరేమో కానీ, ఆర్టీసీ కార్మికుల హృదయాలను గెలువలేరు
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద హరీశ్‌రావు ఫైర్



### ఆర్టీసీ విలీనం ఇంకెప్పుడు?

- యూనియన్లను ఎప్పుడు పునరుద్ధరిస్తారు? 3
- 300 కోట్ల చెక్కు ఇంకా బస్సుభవన్ చేరలేదు
- ప్రభుత్వానికి మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నలు
- రాజకీయ విమర్శలకు దిగిన మంత్రి పొన్నం
- సర్కారు తీరుపై బీఆర్ఎస్ శాసనసభ్యుల నిరసన



3

## నేడు రాష్ట్ర బడ్జెట్

- అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న భట్టి
- మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు
- కేటాయింపులపైనే అందరి దృష్టి
- ఉదయం 9 గంటలకు అసెంబ్లీ హాల్‌లో క్యాబినెట్ సమావేశం

## నేతన్నకు నా వంతుగా..

- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకుంటా
- బర్త్‌డే సందర్భంగా కేటీఆర్ మానవీయ నిర్ణయం
- కుటుంబసభ్యులతో స్టేట్‌హోంలో జన్మదిన వేడుకలు
- 100 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల అందజేత

హైదరాబాద్, జూలై 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఈ ఏడు నెలల కాలంలో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలను తన వంతుగా ఆదుకుంటా.. అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఏటా 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం ద్వారా స్ఫూర్తిని పంచుతున్న ఆయన ఈసారి నిరుపేద కుటుంబాల పిల్లలకు చేయూతనందించారు. బుధవారం కేటీఆర్ పుట్టినరోజు వేడుకలను తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు, కూతురు అలేఖ్యతో కలిసి హైదరాబాద్ స్టేట్‌హోంలో విద్యార్థుల సమక్షంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి 100 మంది విద్యార్థినులకు కేటీఆర్ ల్యాప్‌టాప్‌లను అందజేశారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం ద్వారా నవ్వులు పూయించే కేటీఆర్.. ఈసారి చేనేత కుటుంబాలకు అండగా నిలిచి మానవీయతను చాటుకున్నారు. అత్యధిక మంది చేనేత కుటుంబాలు 11వ పేజీలో

## జ్వరమూ.. మంచిదే!

7

- రోగనిరోధక శక్తి మెరుగు
- హీట్ షాక్ ప్రొటీన్స్ చైతన్యం
- అధ్యయనాల్లో తేలింది ఇదే!



## తక్కువ ఖర్చుతో టీబీ పరీక్ష

టెక్నాలజీని అభివృద్ధి చేసిన 'ఐసీఎంఆర్' 7



## మేడిగడ్డకు బీఆర్ఎస్

- నేడు, రేపు ప్రాజెక్టుల పరిశీలన
- తరలివెళ్లనున్న ప్రజాప్రతినిధులు

హైదరాబాద్, జూలై 24 (నమస్తే తెలంగాణ) : గోదావరిలో నీటి ప్రవాహం ఉన్నా రైతులకు సాగునీటిని అందివ్వటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందనే అంశాన్ని ప్రజలకు తెలియజేసేందుకు, సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుకు బీఆర్ఎస్ మేడిగడ్డ బాట పట్టనున్నది. గురు, శుక్రవారాల్లో కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలించనున్నది. గురువారం శాసనసభలో బడ్జెట్ ప్రసంగం ముగిశాక అక్కడి నుంచే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం మేడిగడ్డకు బయలుదేరనున్నది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన మంగళవారం జరిగిన పార్టీ శాసనసభా పక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో భాగంగా ముందుగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల బృందం కరీంనగర్‌లోని ఎల్ఎండీ (లోయర్ మానేర్‌డ్యామ్)ని పరిశీలించి రాత్రి రామగుండంలో బస చేసి శుక్రవారం జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోని కన్నెపల్లి పంపుహౌస్‌ను సందర్శిస్తుంది. అక్కడి నుంచి మేడిగడ్డకు వెళ్లి బరాజ్‌ను పరిశీలించి తిరిగి హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల శ్రేణులు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల బృందానికి స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యాయి.

## నేడు సిరిసిల్ల బంద్

- ఈ నెల 27న అసెంబ్లీ ముట్టడికి నేతన్నల పిలుపు
- మూడు రోజులుగా పట్టణంలో నిరాహార దీక్షలు

కరీంనగర్, జూలై 24 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : చేనేత రంగ సంక్షోభ నివారణకు కాంగ్రెస్ సర్కార్ దృష్టిసారించకపోవడాన్ని నిరసిస్తూ గురువారం సిరిసిల్ల బంద్‌కు పవర్‌లూం వస్త్ర పరిశ్రమ అనుబంధ సంస్థల ఐక్యవేదిక (జేఏసీ) పిలుపునిచ్చింది. 3 రోజులుగా సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. జేఏసీ పోరాటానికి బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీఐటీయూ వంటి సంఘాలు మద్దతు ప్రకటించాయి. పవర్‌లూం పరిశ్రమకు 11వ పేజీలో




తుక్కు కింద అమ్మిన సాంచాలను వ్యాన్‌లో వేసి తరలిస్తున్న దృశ్యం



### మరో నేతన్న ఆత్మహత్య

- ఏడు నెలలుగా ఉపాధి లేక బలవన్మరణం
- జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం 11






## రైల్వే బడ్జెట్‌లోనూ మొండిచెయ్యే



- రాష్ట్రానికి అరకొర నిధులతో సరి
- కోచ్ ఫ్యాక్టరీ ఊసెత్తని కేంద్రం
- ఏపీకి అధిక కేటాయింపులు

హైదరాబాద్, జూలై 24 (నమస్తే తెలంగాణ): రైల్వే బడ్జెట్‌లోనూ తెలంగాణకు మొండి చెయ్యి చూపారు. రాష్ట్ర విభజన చట్ట ప్రకారం కాజీపేటలో ఏర్పాటు చేయాల్సిన కోచ్ ఫ్యాక్టరీ గురించి కనీసం మాటమాత్రంగానైనా ప్రస్తావించలేదు. దేశవ్యాప్తంగా రైల్వేలకు కేటాయించిన రూ.2,62,000 కోట్లలో తెలంగాణలోని ప్రాజెక్టులకు ఏమిస్తున్నదీ చెప్పలేదు. నిరుడు ఫిబ్రవరిలో ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో తెలంగాణకు రూ.5,071 కోట్లు మాత్రమే 11వ పేజీలో



## ప్రజాపాలనలో ఆడబిడ్డ బందీ

- నిరుద్యోగులపై అప్రకటిత నిషేధం
- పోలీసుల అదుపులో డీఎస్సీ అభ్యర్థి
- జ్వరం బాధిస్తున్నా వదలని పోలీసులు
- ఆరు గంటలపాటు ఠాణాలో నిర్బంధం
- సీఎం ఇంటి ముట్టడికి నిరుద్యోగుల పిలుపుతో పోలీసుల అత్యుత్సాహం

హైదరాబాద్, జూలై24 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు నిరుద్యోగులపై అప్రకటిత నిషేధాన్ని అమలు చేస్తున్నదనే దానికి ఈ ఘటనే నిదర్శనం. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నా, తెల్లారితే డీఎస్సీ పరీక్ష రాయాల్సి ఉన్నదని మొత్తుకున్నా వినని పోలీసులు.. సీఎం ఇంటి ముట్టడికి ఎక్కడ వస్తుందోననే అత్యుత్సాహంతో ఓ నిరుద్యోగ యువతిని ఠాణాలో నిర్బంధించారు. మెడికల్ సర్టిఫికెట్లు చూపి, ఎక్కడికీ వెళ్లబోనని రాతపూర్వకంగా రాసిస్తే తప్ప విడుదల 11వ పేజీలో

- స్వచ్ఛ నగరానికి చెత్తపేరు



స్వచ్ఛ సర్వేక్షణ్ 2024 పురస్కారం పొందిన హైదరాబాద్ నగరంలో మళ్లీ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఇందుకు పాతనగరంలోని సీతారాంబాగ్ రహదారే నిదర్శనం. నగరంలోని అనేక రోడ్డు మలుపుల్లో ఇదే పరిస్థితి. ఇలాంటి చెత్త కుప్పలు జీహెచ్ఎంసీ పరిధిలోనే 2640 ఉన్నాయని ఆస్కి (అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌కాలేజ్ ఆఫ్ ఇండియా) చేసిన సర్వేలో తేలింది. పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణకు ఏటా రూ. 300 కోట్లు ఖర్చు చేస్తున్నా అన్నీ కాగితాలకే పరిమితమై ఆచరణలో మాత్రం ఆశయం అటకెక్కుతున్నది.